## క్రైస్తవులపై దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించండి



**నెల్లూరు కలెక్టరేట్, జనవరి 12,ప్రభాతవార్త :** క్రైస్తవులపై, చర్చిలపై దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని జిల్లా కలెక్టర్‌ను వినతి పత్రం ద్వారా కోరినట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి కే సంజయ్ కుమార్, కాంగ్రెస్ లీగల్ సెల్ ఇంచార్జ్ అడ్వకేట్ సుధీర్ తెలిపారు. ప్రజా సంఘాలు రాజకీయ పార్టీలు క్రైస్తవ సంఘాలు పాస్టర్లు ర్యాలీగా వి ఆర్ సి వద్ద నుండి కలెక్టరేట్ వరకు వెళ్లి కలెక్టర్ కు వినతి పత్రం అందించారు. క్రైస్తవ హక్కుల సమితి కన్వీనర్స్ సతీష్, కళ్యాణ్ సుందర్ మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో క్రిస్మస్ రోజున వ్యాన్ మీద దాడి, చర్చిలపై పాస్టర్లపై దాడులు ఎక్కువయ్యాయని, అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని డిమాండ్ చేశారు. కొంతమంది ఏర్పాటు వాదులు దేశాన్ని కుల మత ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడుతూ పబ్బం గడుపుకుంటున్నారని సిపిఎం నాయకులు కత్తి శ్రీనివాసులు మండిపడ్డారు. క్రైస్తవులపై పాస్టర్లపై మైనారిటీలపై మహిళలపై సోషల్ మీడియాలో జరుగుతున్న దాడులను అరికట్టాలని, ఎలాంటి వివక్ష లేకుండా దేశంలో రాష్ట్రంలో మతసామరస్యాన్ని కాపాడాలని క్రైస్తవ నాయకులు కలివేల ఎలీషా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె జాన్సన్, జానీ జో, పాస్టర్ చంద్రశేఖర్, రాజశేఖర్, సుమన్, చార్లీ, వైసీపీ మహిళా నాయకులు, క్యాథలిక్ ఫాదర్లు, పాస్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కావలిలో మనశంకర్ వరప్రసాద్ సినిమా హంగామా

## అభిమానులతో సినిమాను వీక్షించిన ఎమ్మెల్యే



**కావలి, జనవరి 12 ప్రభాతవార్త :** మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో ప్రముఖ దర్శకుడు అనీల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన మన శంకర్ వరప్రసాద్ సినిమా కావలిలో ఘన విజయంతో ప్రదర్శించడం జరుగుతోంది. ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి వెంకటేశ్వర థియేటర్ వద్దకు వెళ్ళడంతో ఎమ్మెల్యేకు చిరంజీవి, పవన్‌కళ్యాణ్ అభిమానులు మేళ తాళాలతో, బాణసంచాపేలుళ్ళ మధ్య గజమాలతో స్వాగతం పలికి సత్కరించి కేక్‌కట్ చేయించారు. అనంతరం అభిమానులతో కలసి చిత్రాన్ని ఎమ్మెల్యే తిలకించారు. ఈ చిత్రం ఘనవిజయం సాధించిన సందర్భంగా ప్రత్యేక అభినందలు తెలిపారు. కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**బిట్రగుంట జనవరి 12 ప్రభాతవార్త :** బోగోలు మండలం కొండ బిట్రగుంట లోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో భోగి,సంక్రాంతి, కనుమ పర్వదినాన్ని పురస్కరించుకొని దేవాలయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి అరవ రాధాకృష్ణ తెలిపారు. కొండ బిట్రగుంట పాత బిట్రగుంట గ్రామాల్లోని మహిళలతోపాటు చుట్టుపక్కల గ్రామాల మహిళలు కూడా ఈ పోటీల్లో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. కావలి శాసనసభ్యులు దగు మాటి వెంకట కృష్ణారెడ్డి సూచనల మేరకు ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.పోటీల్లో విజేతలకు ప్రోత్సాహక బహుమతి తో పాటు అమ్మవారి చీర తీర్థ ప్రసాదాలు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు

## పీజీఆర్ఎస్ ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించాలి



**కోవూరు, జనవరి 12 ప్రభాతవార్త :** ప్రజా విజ్ఞప్తుల కార్యక్రమానికి వచ్చే ఫిర్యాదుల పట్ల సంబంధిత శాఖ ఉద్యోగులు ప్రత్యేక దృష్టి సారించి వాటిని సకాలంలో పరిష్కరించేలా తగు చొరవ తీసుకోవాలని తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య అన్నారు. కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ఆయన డిప్యూటీ తహసీల్దార్లు, సర్వేయర్లతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చిన ప్రతి ఫిర్యాదును నిశితంగా పరిశీలించి వాటిని సకాలంలో పరిష్కరించేలా చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ బషీర్, రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ మధుసూదన్‌రావు, సర్వేయర్ రమేష్ గౌడ్ ఉన్నారు.

## యువత వివేకాను ఆదర్శంగా తీసుకోవాలి



**కోవూరు, జనవరి 12 ప్రభాతవార్త :** యువత చెడు అలవాటర్లకు బానిస కాకుండా వివేకానంద సూక్తులను ఆయన చెప్పిన సందేశాలను ఆదర్శంగా తీసుకుని అభివృద్ధిలోకి రావాలని రిటైర్డ్ తహసీల్దార్ సురేంద్ర తెలిపారు. కోవూరులోని పచ్చిపాల శంకర్‌రెడ్డి శాఖా గ్రంథాలయంలో సోమవారం జాతీయ యువజన దినోత్సవం మహనీయుడు వివేకానందుని జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఆయన మాట్లాడుతూ వివేకానందుడు చెప్పిన మాటలు నేటికీ చరిత్రలో నిలిచిపోయాయన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులు సుబ్బారావు, రంగారెడ్డి, సత్యనారాయణ , లైబ్రేరియన్ జె. సురేంద్రరెడ్డి, రేషన్ డీలర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణారెడ్డి, తదితరులు ఉన్నారు.

## యువతకు ఆదర్శం స్వామి వివేకానంద

– ఉత్సాహంగా ముగ్గుల పోటీలు





**కోవూరు, జనవరి 12 ప్రభాతవార్త :** యువతకు ఆదర్శం.. జాతికి స్ఫూర్తి ప్రదాత అయిన వివేకానంద జయంతి అపరి ధన్వంతరి యల్లాప్రగడ సుబ్బారావుల జయంతి సందర్భంగా ధనుర్మాసాన్ని పురస్కరించుకుని సోమవారం వేగూరులోని శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో అంగరంగ వైభవంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ ట్రస్టీ ఉపాధ్యాయులు పూడి ప్రసాద్, సుభాషిణి కుమారి దంపతులు మాట్లాడుతూ క్రమం తప్పకుండా గత 13 సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూనే ఉన్నామన్నారు. ఇటువంటి కార్యక్రామల వలన మరుగుల పడిపోతున్న సాంప్రదాయాలు యువతకు అర్థం అవుతాయన్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ముగ్గుల పోటీల్లో పోటీ పడి మహిళలు, చిన్నారులు ఆకర్షణీయంగా ముగ్గులు వేశారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా ఉపాధ్యాయులు అనిత, వెంకటలక్ష్మిలు వ్యవహరించారు. అనంతరం గెలుపొందిన విజేతలకు డాక్టర్ గణేష్, విఘ్నేష్, శుభమస్తు షాపింగ్ మాల్ వారి సౌజన్యంతో 36 మంది విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు, జనవరి 12 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీపార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కామాక్షిసమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో ధనుర్మాస సందర్భంగా ఆలయ ప్రాంగణంలో సోమవారం ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాథం సుబ్బరామయ్య స్వామివారికి అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు.స్వామివారికి పల్లకి సేవ కార్యక్రమాన్ని కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయ కర్తలుగా శివభక్త బృందం వ్యవహరించారు. మాజీ శివాలయం చైర్మన్ సురేష్, మాజీ ధర్మకర్త పాటూరు మోహన్, భక్తులు ఉన్నారు.

## విద్యానగర్‌లో చోరీ

**కోట,జనవరి 12 ప్రభాతవార్త :** కోట మండలం విద్యానగర్‌లోని కొత్తపాళెం రోడ్డు సమీపంలో నివాసం ఉంటున్న అనిల్ అనే ఉపాధ్యాయుడు ఇంట్లో చోరీ జరిగినట్లు పోలీసులకు ఆదివారం పిర్యాదు అందింది, ఆమేరకు పోలీసులు సంఘటన స్థలానికి వేళ్లి పరిశీలించారు. ఇంట్లో ఎవరు లేని సమయంలో బీరువా పగల కొట్టి అందులో ఉన్న ఐదు గ్రాముల బంగారు ఆభరణాలు, రూ 4 వేలు నగదును దోచుకేళ్లారు.

## నారావారి పల్లెలే సియం చంద్రబాబుకు కురుగోండ్ల స్వాగతం



**రాపూరు,జనవరి12ప్రభాతవార్త :** చిత్తూరు జిల్లాలోని తన స్వగ్రామమైన నారావారిపల్లెలో సంక్రాంతి పండుగ నిర్వహించుకునేందుకు వచ్చిన తెలుగుదేశం పార్టీ జాతియ అధ్యక్షుడు, రాష్ట ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు సోమవారం వెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు పూలబోకే అందజేసి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎమ్మేల్యే కురుగోండ్ల రామకృష్ణను అప్యాయంగా పలకరించారు.

## శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహుని నిత్యఅన్నదానానికి రూ.1,00,000విరాళం



**పెంచలకోన(రాపూరు),జనవరి12ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారి నిత్యాన్నదానానికి సోమవారం స్వామి వారి భక్తులు రూ.1,00,000ల విరాళాన్ని అందించినట్లు ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డిశ్రీనివాసుల రెడ్డి తెలియజేశారు. తిరుపతి జిల్లా, తిరుపతిలోని విజయపురం కాలనీకి చెందిన కీ.శే. వెల్లంపల్లిసరోజనమ్మ, భర్త ధర్మరాజయ్య జ్ఞాపకార్థం తమ్ముడు జోన్నా శ్రీకాంత్ ఈ విరాళాన్ని నగదు రూపంలో స్వామి వారి అన్నదానానికి అందజేసినట్లు ఆయన తెలిపారు. స్వామి వారి అన్న ప్రసాదానికి విరాళం అందించిన దాతలకు ఆలయ అధికారులు స్వామి వారి తీర్థ ప్రసాదాలను,శేషవస్త్రాన్ని ఆందజేశారు.

## జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

**నెల్లూరు క్రైమ్, జనవరి 12, ప్రభాతవార్త:** సంక్రాతి పండుగ సందర్భంగా కోడిపందాలు, పేకాట, గుండాట, బెట్టింగ్ వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయబడిందని, ఈ ఆటలను నిర్వహించిన వారితో పాటు పాల్గొన్న వారిపై కూడా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల హెచ్చరించారు. కోడిపందాలకు వినియోగించే కత్తుల తయారీ, విక్రయాలు చేసిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని, ఎవరినీ ఉపేక్షించబోమని జిల్లా పోలీసు శాఖ తరపున స్పష్టం చేశారు. పండుగ సందర్భంగా తమ స్వగ్రామాలకు ప్రయాణం చేసే ప్రజలు తమ విలువైన బంగారు ఆభరణాలు, నగదు, ఇతర విలువైన వస్తువులను ఇంట్లో లాకర్‌లో భద్రపరచుకోవాలని లేదంటే తమ వెంట తీసుకెళ్లి భద్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రజల భద్రతను మరింత బలోపేతం చేసేందుకు జిల్లా పోలీసు వారు అందుబాటులోకి తీసుకువచ్చిన ఎల్‌హెచ్‌ఎంఎస్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చిన్నపిల్లలు వాహనాలను నడిపినట్లు గానీ, మద్యం సేవించి వాహనాలను నడిపినట్లు గానీ గుర్తిస్తే అటువంటి వారితో పాటు వారి తల్లిదండ్రులు/వాహన యజమానులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈవ్‌టీజింగ్, అల్లరి, తుంటరి చేష్టలకు పాల్పడిన వారిపై ఎలాంటి సహనం చూపకుండా కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. పండుగ సమయంలో రహదారి మార్గాలు, ముఖ్య కూడళ్లు, జనసమ్మర్దం ఉండే ప్రాంతాల్లో పోలీసు పెట్రోలింగ్ పెంచి, బీట్ సిబ్బందితో ప్రత్యేక గస్తీ ఏర్పాటు చేసినట్లు జిల్లా పోలీసు శాఖ వెల్లడించింది. అక్రమ మద్యం రవాణాను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రధాన చెక్‌పోస్టుల వద్ద విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల విక్రయాలు, రవాణా, సేవనానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పై పేర్కొన్న చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారి గురించి సమాచారం తెలిసిన పక్షంలో డయల్ 112 కానీ, సంబంధిత పోలీస్‌లకు కానీ సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీనిచ్చారు.

## అందరినీ అలరించిన స్వరాభిషేక కార్యక్రమం



**కావలి, జనవరి 12 ప్రభాతవార్త :** ప్రముఖ స్వరగాయకులు కెజె.ఏసుదాసు జన్మదినోత్సవం సందర్భంగా పట్టణానికి చెందిన గాయకులు కారంచేటి నాగమల్లేశ్వరశర్మ ఆధ్వర్యంలో రైల్వేరోడ్డులోని కరోనేషన్ రీడింగ్‌రూమ్ వద్ద స్వరాభిషేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏసుదాస్ పాడిన మెలోడి గీతాలను గాయని సుజాతతో కలసి పాడి అందరిని అలరించడం జరిగింది. ఈ స్వరాభిషేకం కార్యక్రమానికి పట్టణ, పరిసర ప్రాంతాల నుంచి ప్రజలు, ఏసుదాసు అభిమానులు పాల్గొన్నారు. పలువురు ఆయనను శాలువలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి అభిమానాన్ని చాటుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తల్లి ఆశీస్సులు, తన కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో తానే నేర్చుకుని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమానికి వచ్చి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## కుల్లూరులో సంక్రాంతి సంబరాలు



**కలువాయి జనవరి 12 ప్రభాతవార్త :** మండలంలోని కుల్లూరు నందు సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని ముందుగా వేడుకలను మాజీ శాసనమండలి సభ్యులు మాదాసు గంగాధరం నళినమ్మ ల ఆద్వర్యంలో సంబరాలను ఘనంగా నిర్వహించారు.ప్రతి ఏడాది నిర్వహించే కార్యక్రమాలలో భాగంగా కుల్లూరు పంచాయితీలోని రాజుపాళెం వెంకటరెడ్డిపల్లి,కుల్లూరు గ్రామాలలో ముగ్గుల పోటీలతోపాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలను మహిళలు పాల్గోని పెద్దఎత్తున నిర్వహించారు.కుల్లూరులో నిర్వహించిన ముగ్గుల పోటీలలో 145 మంది పాల్గొన్నారు. గెలుపొందిన వారికి మాదసు దంపతుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కుల్లూరు పంచాయితీలోని అన్ని ప్రాంతాల వారు సంక్రాంతి పండుగను సుభిక్షంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## నూకన పల్లిలో నీటి సమస్య పరిష్కరించాలంటు వినతి



**కలువాయి జనవరి 12 ప్రభాతవార్త :** మండలంలోని నూకనపల్లి గ్రామంలో ఉన్న నీటి సమస్యను పరిష్కరించాలని కోరుతు జనసేన పార్టీ మండల నాయకులు, సోమవారం డిప్యూటి ఎంపిడిఒ వరప్రసాద్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. అదే విధంగా ఆగ్రామంలో నేనూతన బోరు నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు జనసేన పార్టీ దృష్టికి తీసుకొని రావడం జరిగిందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.పార్టీ మండలా ద్యక్షులు పెరంకొండ మనుహార్,ేణయ్య, పువ్వాడి నరేష్,సుంకు రామకిషోర్, సుశర్ల హరి, మాలే హరిప్ర సాద్, శ్రీరాం నాగయ్య,గ్రంధి సురేష్,జయంత్ తదితరులున్నారు.

## యువత వివేకానంద స్వామిని స్ఫూర్తిగా తీసుకోవాలి



**కావలి, జనవరి 12 ప్రభాతవార్త :** యువత జాతీయతభావంత వివేకానంద స్వామిని స్ఫూర్తిగా తీసుకొని దేశంకోసం, సమాజం కోసం పాటు పడాలని మాజీ మున్సిపల్ ఛైర్మెన్ నగళ్ళ శ్రీనివాసకిరణ్ తెలిపారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా సోమవారం సనాతన పౌండేషన్ ఆధ్వర్యంలో నైలకొండ రామక్రిష్ణారెడ్డి సహకారంతో కావలి రైతు బజార్ ప్రాంగణంలో మాజీ మున్సిపల్ ఛైర్మెన్ చేతుల మీదుగా బ్యాగులు పంపిణీ చేయడం జరిగింది. ప్రతి ఒక్కరూ పర్యావరణరహిత కోసం పనిచేస్తూ ప్లాస్టిక్ వడకాన్ని తగ్గించాలని తెలిపారు. ఈ సందర్భంగా సనాతన పౌండేషన్ వారిని స్ఫూరితగా తీసుకొని అభినందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బొద్దుకూరి నారాయణరావు, యాదవ సమాజ ప్రతినిధులు సమాధి క్రిష్ణ సామాజిక సేవకుడు చిలకపాటి శ్రీనివాసులు, కన్వీనర్ స్వర్ణబ్రహ్మయ్య, విశ్రాంత హెచ్ఎం ఆజిత్‌బాబు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## హెల్మెట్ వాడకంపై అవగాహన ర్యాలీ



**కావలి, జనవరి 12 ప్రభాతవార్త :** కావలి రవాణాశాఖ ఆధ్వర్యంలో 37వ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలను పురష్కరించుకొని సోమవారం ద్విచక్రవాహనదారులతో హెల్మెట్ల వాడకంపై స్థానిక ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ వద్ద నుండి సెల్ఫీ పాయింట్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీని ఆర్టీఓ మురళీధర్ జెండాఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్టీఓ మాట్లాడుతూ ద్విచక్రవాహనదారులకు హెల్మెట్ వాడకంపై, రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించి తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంవిఐ ఆర్.సుందరరావు, అసిస్టెంట్ ఎంవిఐ కరుణకార్, లక్ష్మిబాయి, ఎస్ఐలు సుమన్, గోపిచంద్, రవాణాశాఖ, పోలీస్‌శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇళ్ళ స్థలాలుకు ఆన్‌లైన్‌లో ఉన్న లోపాలు సరిదిద్దాలి : బిజెపి



**బుచ్చి జనవరి 12 ప్రభాతవార్త :** ఇళ్ళ స్ధలాలకు ఆన్‌లైన్‌లో ఉన్న లోపాలు సరిద్దిద్దాలని ఇల్లులేని నిరుపేదలను తీసుకొని ఇళ్ళు ఇవ్వాలని బిజెపి అర్బన్ అధ్యక్షులు రామిశెట్టి కళ్యాణ్‌కుమార్, నేతృత్వ ంలో డిప్యూటి తహసిల్దారు మల్లికార్జునకు వినతి పత్రం అందజేశారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాల పేరుతో అందరికి మంచి చేస్తానని చెప్పి నవరత్నాలలో ఒక రత్నం అయినటువంటి అందరికి ఇళ్ళ స్ధలాలకు తూట్లు పొడిచారని విమర్శించారు.ఇళ్ళు ,స్ధలాలు లేని నిరుపేదలకు ఇస్తామని చెప్పి ఆన్‌లైన్ చేసుకోని వారికి ఇవ్వకుండా స్ధానిక నాయకులు చెప్పిన వారికి ఇచ్చారని అన్నారు.అనేక మంది పేదవారు ఇళ్ళ స్ధలాలు లేక,ఇళ్ళు లేక బాడుగు ఇండ్లలో నానా అవస్ధలు పడుతున్నారని అన్నారు.ఎన్‌డిఎ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత నిరుపేదలకు ఇల్లు స్ధలాలు ఇస్తామని చెప్పారు. ఇళ్ళ స్ధలాలకు ఆన్‌లైన్ చేసుకుందామని పోతే గత ప్రభుత్వం హయాంలో మీపేరు ఆన్‌లైన్‌లో ఉందని చెబుతున్నారు. మీకు ఇళ్ళస్ధలాలు వచ్చి వున్నాయని చెపుతున్నారు. దీంతో ప్రజలు ఏమి చెయ్యాలో అర్ధంకాక నానా అవస్ధలు పడుతున్నారు. వెంటనే అధికారులు స్పందించి ఆన్‌లైన్‌లో సరిచేయాలని కోరారు.ఈకార్యక్రమంలో భిజెపి నాయకులు జిల్లా ఉపాధ్యాక్షులు కాసా శ్రీనివాసులు, జిల్లా కార్యవర్గ సభ్యులు రామిశెట్టి మోహన్‌బాబు,కోఆపరేటివ్ బ్యాంకు సభ్యులు మాచవరం శ్రీనివాసులు, ఎస్‌సి మోచ్చ జిల్లా ఉపాధ్యాక్షులు గోళ్ళ నర్సింహులు, బిజెపి నాయకులు గంగపట్నం శ్రీనివాస్‌తేజ, అర్బన్ ఉపాధ్యాక్షులు సందల నాగేశ్వరరావు, ఇల్లు లేని నిరుపేదలు కార్యకర్తలు పాల్గోన్నారు.

## వివేకానందకు నివాళులర్పించిన బిజెపి నాయకులు



**కావలి,జనవరి 12 ప్రభాతవార్త :** బిజెపి పట్టణ అధ్యక్షులు మందకిం ణ్‌కుమార్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని సోమవారం స్థానిక వివేకానంద పార్కువద్ద ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద జయంతి సందర్భంగా భారతదేశ యువతకు స్ఫూర్తినిచ్చే జాతీయ యువజన దినోత్సవం జరుపుకోవడం చాలా సంతో షంగా ఉందన్నారు. ఆయన ఆలోచనలను, ఆదర్శాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో టెలికం ఆడ్వైజర్ కమిటీ సభ్యులు కుట్టుబోయిన బ్రహ్మానందం, కిసాన్‌మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సన్నిగంటి సీనయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దిశెట్టి నరేంద్ర, పట్టణ ప్రధాన కార్యదర్శి గుడిపల్లి ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌చే ఏపీ ఎడిటర్స్ రిపోర్టర్స్ యూనియన్ డైరీ ఆవిష్కరణ



**నెల్లూరు కలెక్టరేట్, జనవరి 12, ప్రభాతవార్త :** సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని శంకరం హాల్లో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ రిపోర్టర్స్ యూనియన్ డైరీని అట్టహాసంగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీఈఆర్‌యూ సభ్యులు రాజేంద్ర ప్రసాద్, గుడ్డి ప్రసాద్, డోలా హరి, వెంకటేశ్వర్లు తదితరుల పాల్గున్నారు.

## నేడే నియోకవర్గంలో మంత్రి ఆనం, ఎంపి వేమిరెడ్డి పర్యటన

**ఆత్మకూరు , జనవరి12,ప్రభాతవార్త:** ఆత్మకూరు నియోజకవర్గంలో రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి, నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలు మంగళవారం పర్యటిస్తారని మంత్రి ఆనం కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు,మెరుగైన మౌళికవసతుల కల్పనే లక్ష్యంగా ఆత్మకూరు నియోజకవర్గంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి , ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలు విస్తృతంగా అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని, మంగళవారం ఉదయం నియోజకవర్గంలోని అనంతసాగరం, మర్రిపాడు, ఏఎస్‌పేట, సంగం, చేజర్ల మండలాల్లో అభివృద్ధి పనులకు మంత్రి ఎంపి ప్రారంభోత్సవాలు చేస్తారని , నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డిప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలోని విపిఆర్ ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేసిన 6అమృతధార వాటర్‌ప్లాంట్లను , 69లక్షల ఉపాదిహామీ నిధులతో నిర్మించిన సిమెంటు రోడ్లను ప్రారంభోత్సవం , ఏఎస్‌పేట మండలం మదారాబాదులో 22,80లక్షలతో జలజీవన్ మిషన్ రక్షిత మంచినీటి పథకం ప్రారంభోత్సవాల్లో మంత్రి , ఎంపి పాల్గొంటారని, అనంతసాగరం మండలం ఎగువపల్లి, మర్రిపాడు మండలం రాజుపాళెం, ఏఎస్‌పేట మండలం మదారాబాదు, కావలియడవల్లి, సంగం మండల కేంద్రంలో, చేజర్ల మండలం ఎన్‌వికండ్రికలో విపిఆర్అమృతధార వాటర్‌ప్లాంట్, సిమెంట్ రోడ్లను మంత్రి , ఎంపి ప్రారంభిస్తారని వారు తెలిపారు.

## సర్వాంగసుందరంగా తాసిల్దారు కార్యాలయం

శబాష్ గిరీశం అంటున్నసహ ఉద్యోగులు, ప్రజానీకం



**కలిగిరి,జనవరి11,ప్రభాతవార్త;** కలిగిరి మండల కేంద్రం ఎప్పుడోనిర్మించగా ప్రస్తుతంబిల్డుంగు అంతారం గుమాసి, పెచ్చులూడిపోయి ఉంది. అది చూసి చలించి పోయిన ఓఅధికారి దాని రూపురేకలు మార్చ డమే కాకుండా తన సొంత డబ్బును సైతం కర్చు పెట్టి తాసిల్దారు కార్యాల యాన్ని సుందరంగా తయారు చేశారు.. ఇది చూసిన సహ ఉద్యోగులు మెచ్చుకోగా, అక్కడకు వివిద పనులపై వచ్చే ప్రజానీకం మాత్రం 'శబాషయ్యా గిరీశం' అంటూ పొగుడుతున్నారు.కలిగిరి మండల కార్యాలయం స్థాపించి సుమారు40 సంవత్సరాలు కావస్తుంది. దీనితో కర్యాలయలోని అనేక రూములు పెచ్చులూడిపోయి వర్షాలు పడినప్పు డల్లా ఉరుస్తున్నాయి. దీనితో కార్యాలయంలోని పర్నీచర్ తోపాటు అనేక విలువైన రికార్డులు సైతం వర్షాలకు తడిసి పోయి చదలు పట్టి పనికి రాకుండా పోతున్నాయి.గోడలు సైతం నెర్రెలుబారి ఇబ్బందిగా మారాయి.ఇది చూసిన కార్యాలయం శిబ్బందికానీ, వివిధపనులపై వచ్చినవారుసైతం ఇబ్బం దులు పడుతున్నారు. అయినా ఏఅధికారీ దీనిపై మనసు పెట్టి పనిచేసిందిలేదు. ఒకవేళ ఏఅదికారైనా చేసినా తూతూ మత్రంగా చేసి పోయినవారే. ఈ తరుణంలో సుమారు సంవత్సరం క్రితం కలిగిరి మండ లానికి ఇన్నారీ మండల తాసిల్దారుగా మొలతాటి గిరీష్ అనే అధికారి రావడం జరిగింది.వచ్చినప్పటినుండి తమ కార్యాలయ పను లు చక్కదిద్దుకుంటూను ప్రజా ప్రతినిదుల మాటను అనుసరించి పనులు చక్కబెడుతున్నారు. దీనితో అధికా రికి కూడా పెద్దల నుండి పనిచేసే అధికారిగా మంచి మార్కులు తెచ్చుకున్నారు. ఈక్రమంలో రీసర్వే కార్యక్ర మంపగడ్బందీగా చేస్తూ, చేయిస్తూ మిగిలిన పనులు, పెడింగ్ పనులు చేసుకుంటూ పోతున్నారు. అయితే ఇటీవల కాలంలో కురిసిన బారీ వర్షాలకు కార్యాలయగదులన్నీ ఉరవడం, రికార్డులు తడిసి పోవడంతో కళ్లారా చూసిన ఆ అదికారి కార్యాలయ బాగుకోసం నడుం బిగిం చాడు. తోటి ఉద్యోగుల(పనుల్లో) సహకార తీసుకుంటూ సుమారు 40రోజులకుకష్టపడి కార్యాలయం రిప్లేన్నీ తానే దగ్గరుండి చేయించాడు. ఎవర్నీ ఒక్కరూపాయి అడక్కుండానే కార్యాలయాకి కావలసినవన్నీ సమ కూర్చి తాసిల్దారు కార్యాలయాన్ని రంగులతో అందంగా తీర్చి దిద్దారు. ఇదేవిషయమై "ప్రభాత వార్త" పలకరి ంచగా నిజంగానే కార్యాలయంలో ఉన్న ఇబ్బందులుచూసే చలించి పోయానని మండల ఇన్చార్జ్ తాసిల్దారు మొలతాటి గిరీష్ తెలిపారు.తనకు వచ్చిన జీతం ఇంట్లోలెక్కచెప్పాల్సిన అవసరం ఉండదన్నారు.దీనితో తనకు ఉన్నదాంట్లో కొంత కర్చు చేసి తాను పనిచేసే కార్యాలయాన్ని అందంగా చూడాలని తాపత్రయంతోనే ఈపనులు చేయించడం జరిగిందన్నారు. ఇందులో ఎవరి దగ్గరాఒక్కరూపాయికూడా ఆశించలేదన్నారు. తమ కార్యాల సహ ఉద్యోగులు పనుల విషయంలో తనకు తోడుగా ఉన్నారని గిరీష్ తెలిపారు. ఇది చూసిన ప్రజలు మాత్రం ఇలాంటి అధికారు లుకూడా ఉన్నారా!అంటూ మెచ్చుకుంటున్నారు.

## జనవహిత వాత్సల్య చిన్నారుల చదువులకై ఆర్థిక చేయూత



**నెల్లూరు,జనవరి12 ప్రభాతవార్తవిద్య :** డాక్టర్ టి.కోటేశ్వరారవు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని స్థానిక జనహిత వాత్సల్య ఆశ్రమంలోని పేద చిన్నారుల చదువుల నిమిత్తం రూ.లక్ష రూపాయాల నదగదును ఆశ్రమ నిర్వహణ కార్యదర్శి జీవి సాంబశివరావు కి సోమవారం అందజేశారు. ఈసందర్భంగా సాంబశివరావు మాట్లాడుతు వృత్తిలో ఎంతో బిజీ గా ఉన్నపట్టికి ఆయన జన్మదిన వేడుకలను చేసుకోకుండా ఆ నగదును ఆశ్రమంలోని చిన్నారుల చదువులుకోసం, ఆశ్రమ నిర్వహణ కోసం అందించటం గర్వకారణమన్నారు. ఇటువంటి కార్యక్రమాల నిర్వహణతో వారిలోని గొప్పతనం తేట తెల్లమౌతుందన్నారు. డాక్టర్ కోటేశ్వరావు నిండు నూరేళ్లు సంతోషంగా ఉండానలి కోరారు. అనంతరం ఏపి హంస జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్ రావు మాట్లాడుతు పుట్టిన రోజును పురస్కరించుకని విద్యార్దుల చదువులు, ఆశ్రమ నిర్వహణ కోసం కోటేశ్వరావు రూ.లక్ష వితరణ చేయటంతోపాటూ ఆశ్రమంలోని వృద్దులు, చిన్నారులకు ఎటువంటి ఆరోగ్య సమస్యలు వచ్చినా ఒక్క రూపాయి కూడా ఫీజు తీసుకోకుండా ఉచిత వైద్య సేవలుఅందిచి ఆయన ఆదర్శప్రాయులన్నారు. వేలకువేలు ఫీజులు వసూళ్లచేసి వైద్యం చేసే ఈ రోజుల్లో నామ మాత్రపు ఫీజులు వసూల్లుచేసి వ్యాధని నిర్ధారించి పేద ప్రజలకు అందుబాటు ధరల్లో వైద్యంచేస్తూ ప్రజల మన్ననలు అందుకుంటున్న వైద్యులు అరుదుగా ఉంటారని, వీరిలో కోటేశ్వరరావు ప్రధమ వరుసలో ఉంటారన్నారు. కోటేశ్వరరావు తో పాటూ ఆయన సతీమణి డాక్టర్ ల క్ష్మీ కూడా రెడ్‌క్రాస్‌లో విధులు నిర్వహిస్తూ ఎంతోమంది క్యాన్సర్ రోగులకు ఉత్తమ సేవలు అందించి వారి ఆదరాభిమానాలు చోరగొన్నదన్నారు. ఇటువంటి ఉత్తమ వైద్యులు నేడు ఆశ్రమానికి రావటం మిక్కిలి సంతోషంగా ఉందన్నారు. అనంతరం కోటేశ్వరరావు, ఆయన సతీమణి లక్ష్మీలను ఆశ్రమనిర్వాహకులు సాంభశివరావు, హంస జిల్లా అధ్యక్షులు చేజర్ల సుదాకర్‌రావులు శాలువాలు కప్పి , పుష్పగుచ్ఛాలు అందించి సత్కరించారు. అవర పరిమళ, వాత్సల్య సిబ్బంది మల్లిఖార్జున,గిరి తదితరులుపాల్గొన్నారు.

## వివేకానందుడిని మరిచిన ఇనమడుగు



**కోవూరు, జనవరి 12 ప్రభాతవార్త :** యువతకు ఆదర్శం.. జాతికి స్ఫూర్తి ప్రదాత అయిన వివేకానంద విగ్రహాన్ని గతంలో వివేకానంద యువజన సంఘం అధ్యక్షుడుగా ఉంటూ ప్రస్తుతం అమెరికాలో నివశిస్తున్న మాంఒరెడ్డి వంశీధర్‌రెడ్డి ఇనమడుగు కూడలిలో వివేకానంద విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అప్పట్లో ఆయన క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం జనవరి 12వ తేదిన ఆ విగ్రహానికి రంగులు వేయించి పుష్పమాలతో అలంకరించేవారు. ప్రస్తుతం ఆయన అమెరి కాలో నివాసం ఉండడంతో సోమవారం వివేకానంద జయంతి అయినా ఎవరూ ఆ విగ్రహాన్ని పట్టించుకున్న దాఖలాలు లేవు. ఇనమడుగు గ్రామంలో, వైసీపీ, టీడీపీ, బీజేపీ పార్టీల నాయకులు ఉన్నా ఎవరూ కూడా కనీసం ఆ మహనీయునికి పూలమాల వేయాలనే ఆలోచన లేకపోవడం గమనార్హం.

## యువత దేశభక్తిని కలిగి ఉండాలి



**కావలి, జనవరి 12 ప్రభాతవార్త :** ఆత్మవిశ్వాసం,సహనం, దేభక్తి కలిగి ఉండాలని యువతకు స్వామి వివేకానంద పిలుపునిచ్చారని డిప్యూటీ డిఈఓ కావలి డివిజన్ జూనియర్ రెడ్‌క్రాస్ నోడల్ అధికారి ఎం.హరిప్రసాద్ పేర్కొన్నారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా సోమవారం జూనియర్ రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ నందు నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని వివేకానంద చిత్రపటానికి పూలమాల సమర్పించి మాట్లాడారు. గత ఆరునెలలుగా జూనియర్ రెడ్‌క్రాస్ ఆద్వర్యంలో పాఠశాలలో అనేక అవగాహన కార్యక్రమాలు, ఆరోగ్య శిబిరాలు నిర్వహించామని, ముఖ్యంగా మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. కావలి రెడ్‌క్రాస్ ఉపాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ మాట్లాడుతూ మారుతున్న సమాజానికి అనుకూలంగా మార్పును ఆహ్వానించని ఏ వ్యవస్థ అయినా పతనం కాకతప్పదు. మార్పు ఒకప్రవాహం లాంటిది ఆహ్వానిద్దాం అని స్వామివివేకానంద అన్నారని వారి బోధనలు ఎల్లప్పుడూ, యువతకు ఆదర్శనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి రెడ్‌క్రాస్ ఛైర్మెన్ డి.రవి.ప్రకాష్,వైస్‌ఛైర్మెన్ కె.హరినారపరెడ్డి,పాలకమండలి సభ్యులు, జూనియర్ రెడ్‌క్రాస్ అడ్వైజర్ బెజవాడ ప్రసన్నకుమార్, జూనియర్ రెడ్‌క్రాస్ కన్వీనర్, హరినాథ్, ప్రముఖ న్యాయవాది గొట్టిపాటి మనోరమ, జిల్లా పాలకమండలి సభ్యులు కలికి శ్రీహరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు స్టేషన్ ఎదుట నిరసన



**వింజమూరు, జనవరి 12, ప్రభాతవార్త :** వింజమూరు మండల కేంద్రంలో ఇటీవల జరిగిన పలు చోరీ కేసుల బాధితులు తమకు న్యాయం చేయాలని కోరుతూ సోమవారం పోలీసు స్టేషన్ ఎదుట నిరసన వ్యక్తం చేసి రోడ్డుపై బైటాయించారు. గత వారం పంచాయతీ పరిధిలోని ఎర్రబెల్లి పాలెంలో జరిగిన చోరీ కేసుకు సంబంధించిన అనుమానితులను పోలీసులు పట్టుకున్నప్పటికి సక్రమంగా విచారించకుండా వదిలేశారని బాధితులు ఎస్సై తీరును నిరసిస్తూ ఆందోళనకు దిగారు. స్థానిక ఎస్‌బీఐ బ్యాంకు సమీపంలోని గత అక్టోబర్ లో ఓ ఇంట్లో జరిగిన చోరీ కేసుకు సంబంధించిన బాధితులు తమకు న్యాయం జరగలేదంటూ ఆందోళనకు దిగారు. పలు సార్లు పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఎస్సైకు తమ గోడను వినిపించినప్పటికి పట్టించుకోలేదని బాధితులు కన్నీరుమున్నీరవుతున్నారు. వెంకటాద్రిపాలెం మేకలు దొంగతనం కేసుకు సంబంధించి పట్టుకొని బాధితులకు న్యాయం చేసే విధంగా ఎస్సై రాజీ కుదిర్చి న్యాయం చేయలేదని బాధితులు వాపోయారు. ఆందోళన చేస్తున్న వారి దగ్గరికి ఎస్సై వచ్చి అనుమానితులను వదిలిపెట్టలేదని విచారణ చేస్తున్న నేపథ్యంలో వారికి అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నెల్లూరు సీపీఎస్ పోలీసులకు అప్పగించామన్నారు. పలు దొంగతనాల కేసులు సంబంధించి విచారిస్తున్నామని, దొంగలు దొరకగానే బాధితులకు న్యాయం చేసే విధంగా చర్యలు చేపడతామన్నారు. స్టేషన్ పరిధిలో జరిగే దొంగతనాల విషయాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం కూడా జరిగిందని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విధులు నిర్వర్తిస్తున్నామని, దొంగల పట్ల ఎలాంటి అలసత్వం వహించమని, శాంతి భద్రతల పరిరక్షణ తమ మొదటి బాధ్యతని, ఇలా రోడ్డుపై ఆందోళన చేయడం సరైన పద్ధతి కాదన్నారు.

## రైతు సంఘం ఆధ్వర్యం కలెక్టరేట్ వద్ద ధర్నా



**నెల్లూరు కలెక్టరేట్, జనవరి 12, ప్రభాతవార్త** అనకాపల్లి జిల్లా రైతు సంఘం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఎం అప్పల రాజు పై పెట్టిన పి.డి చట్టమును ఎత్తివేయాలని, ప్రజా ఉద్యమాలపై కూటమి ప్రభుత్వం విధిస్తున్న నిర్బంధాన్ని మానుకోవా లని, అప్పలరాజుని తక్షణమే విడుదల చేయా లని డిమాండ్ చేస్తూ కార్మిక, రైతు సంఘాల ఆధ్వర్యంలో నెల్లూరు విఆర్‌సి సెంటర్‌నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీ అనంతరం కలెక్టరేట్ వద్ద ధర్నా చేసి కలెక్టర్ కి వినతి పత్రం అందజేయడం జరిగినది ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కే అజయ్ కుమా ర్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలే వెంగయ్య, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముత్యాల గురు నాథం మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రజలు ఎదుర్కొనేటటువంటి సమస్యల మీద అనకాపల్లి జిల్లా రైతు సంఘం జిల్లా కార్యదర్శి అప్పలరాజు పై పిడి యాక్ట్ చట్టాన్ని ప్రయోగించి అతనిని అర్ధరాత్రి సమయంలో దొంగ గంజాయి కూని కోరు లాగా అరెస్టు చేయడం దుర్మార్గం అన్నారు. ప్రజా సమస్యల మీద పోరా డేటటువంటి ప్రజా ఉద్యమకారులపై పిడి యాక్ట్ పెట్టడం కూటమి ప్రభుత్వానికి ఇంటికి పోయే రోజులు దగ్గరపడ్డాయని వారు కొనియాడారు. అనంతరం నాయకులు కలెక్టర్ కి వినతి పత్రం అందజేయడం జరి గింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టి వి ప్రసాద్, గోగుల శ్రీనివాసులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎం మోహన్ రావు, రైతు సంఘం నాయకులు గంగపట్నం రమణయ్య, నాయకులు జి నాగేశ్వర రావు, ఎం సుధాకర్, షేక్ షాన్వాస్ తదితరులు పాల్గొన్నారు.

## రామసీత వెల్ఫేర్ ఫౌండేషన్‌చే సంక్రాంతి క్రికెట్ టోర్నమెంట్ పోటీలు



**చిల్లకూరు, జనవరి 12, ప్రభాతవార్త** మండలంలోని ఏరూరు గ్రామంలోని శివగణేష్ క్రీడా మైదానంలో కీర్తిశేషులు చేవూరు చెంచురామయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు రామసీత వెల్ఫేర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చేవూరు నాగరాజు ఆధ్వర్యంలో సంక్రాంతి క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ఏర్పాటు చేశారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవ త్సరం కూడా వారి తండ్రి చేవూరు చెంచురామయ్య జ్ఞాపకార్థం సంక్రాంతి క్రికెట్ టోర్నమెంట్ను నిర్వ హించడం జరుగుతుందని, ఈ టోర్నమెంట్ ఐదు రోజులపాటు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందు లో ఐదు జట్లు పాల్గొంటాయని, పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా 25 వేల రూపా యలు, రెండవ బహుమతి 12వేల ఐదువందల రూపాయలు, మూడవ బహుమతి 5వేల రూపాయలను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ క్రికెట్ పోటీల్లో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# అన్ని సమస్యలకు పరిష్కారం బుచ్చి బైపాస్



బుచ్చిరెడ్డిపాలెం బైపాస్ రోడ్డు ఊహా చిత్రం

**బుచ్చి జనవరి 12 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాల్టీలో ట్రాఫిక్ సమస్య తగ్గాలన్నా...... బుచ్చిరెడిపాళెం మున్సిపాల్టీ మరింత అభివృద్ధి చెందాలన్నా బైపాస్ రోడ్డు ఒక్కటే మార్గం. అనేక మున్సిపాల్టీలకు బైపాస్ రోడ్డులు ఉన్నాయి.కాని బుచ్చిరెడ్డిపాళెంకి మాత్రమే బైపాస్‌రోడ్డు లేదు.గతంలో నెల్లూరు ట్రంకురోడ్డు ట్రాపిక్ సమస్య తగ్గడానికి మిని బైపాస్ వేయడంతో ట్రాపిక్ సమస్యల తగ్గింది.ఈవిషయం నిపుణులే చెబుతున్నారు. ఇటీవల పోట్టేపాళెం కాజ్‌వే పైన బ్రిడ్జి కి కూడా శంకుస్థాపన జరిగింది.భవిష్యత్తులో నెల్లూ రు నుండి జొన్నవాడ మీదుగా సంగంకి బుచ్చిరెడ్డిపాళెం టౌన్‌తో సం బంధం లేకుండా 40 నిమిషాలలో వెళ్లిపోవచ్చు. బుచ్చిరెడ్డిపాళెంకి బైపాస్ వస్తే చెల్లాయపాళెం,సాల్మాన్‌పురం, జెండాదిబ్బ వంటి గ్రామా లు కూడా మున్సిపాల్టీలో కలిసి పోతాయి. బుచ్చి మున్సిపాల్టీ మరిం త అభివృద్ధి చెందుతుంది. బైపాస్‌రోడ్డు వస్తే ఇంజనీరింగ్ కాలేజిలు, సూపర్ స్పెషాల్టి హాస్పటల్స్ వంటివి వచ్చే అవకాశం ఉంది. బుచ్చిరెడ్డి పాళెం ముంబాయి రహదారిలో,చెన్నూరురోడ్డులో ట్రాపిక్‌సమస్య ఉం డదు. పెద్దపెద్ద లారీలన్ని బైపాస్‌రోడ్డులో వెళ్ళిపోతాయి. ఆర్టీసి బస్టాండ్ కూడా అభివృద్ధి చేస్తే అసలు ట్రాపిక్ సమస్యే ఉండదు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మున్సిఫల్ శాఖా మంత్రి పొంగూరు నారాయణ,కోవూరుశాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి,నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి బుచ్చిరెడ్డిపాళెం బైపాస్‌రోడ్డు విషయం పూర్తిగా దృష్టి పెడితే బుచ్చికి బైపాస్ రోడ్డు వస్తుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

### బుచ్చికి బైపాస్ వస్తుందని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కూడా చెప్పారు : సూరాయపాళెం పవన్



దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారా యణరెడ్డి సంగం మండలం జెండాదిబ్బ గ్రా మానికి వచ్చినప్పుడు ఈ గ్రామంలో ఎవ్వరు స్థలాలు,ఇళ్ళు అమ్ముకోవద్దని, భవి ష్యత్తులో బైపాస్‌రోడ్డు వస్తుందని చెప్పివున్నారని ,సం గం మండలం టిడిపినాయకులు సూ రాయ పాళెం పవన్ తెలిపారు.బైపా స్‌రోడ్డు వస్తే జెండాదిబ్బ గ్రామం కూ డా అభివృద్ధి చెందుతుందని అన్నారు. భవిష్యత్తులో జెండాదిబ్బ గ్రామంబుచ్చి మున్సిపాల్టీలో కూడా కలిసే అవకాశం ఉందని అన్నా రు. మున్సిఫల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ,ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యేవేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి,నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి బుచ్చి బైపాస్ గురించి ఆలోచించి బైపాస్ రోడ్డు వేయిస్తే బుచ్చి మరింత అభివృద్ధి చెందుతుంది.

### బుచ్చికి బైపాస్ చాలా అవసరం : నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి



రోజురోజుకి అభివృద్ధి చెందుతున్న బుచ్చిరెడ్డి పాళెంకి తప్పకుండా బైపాస్‌రోడ్డు అసరమని జి ల్లాటిడిపి రైతుసంఘంఅధ్యక్షులు నెల్లూరు ప్రభా కర్‌రెడ్డి తెలిపారు. బైపాస్‌రోడ్డు వస్తే ముంబాయి రహదారిలో ట్రాపిక్‌సమస్య,చెన్నూరురోడ్డులో ట్రాపిక్‌సమస్య ఉండదనిఅన్నారు.ఈ విషయం ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిదృష్టికి తీసుకొనివెళ్ళిఉన్నామని మరో సారికూ డా బైపాస్‌రోడ్డు విషయం ఆమె దృష్టికి తీసుకొని వెళతామని అన్నారు.

### బుచ్చికి బైపాస్ వస్తే నగరం అభివృద్ధి చెందుతుంది' అనేక మున్సిపాల్టీలకు బైపాస్‌రోడ్డులున్నాయి. : వింజం రామానాయుడు



బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాల్టీ నడి ఊరు లో నుండి ముంబాయి రహదారి వెళు తుంది.రో జురోజుకి ట్రాపిక్ సమస్య జఠిల మౌతుంది. భవిష్యత్తును దృష్టిలో పెట్టు కొనిబుచ్చిరెడ్డిపాళెంకి బైపాస్ రోడ్డు వేయా ల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రస్తుతం బద్వేల్ మున్సిపాల్టీకి కూడా బైపాస్‌రోడ్డు దాదాపు పూర్తి కావస్తుంది. బద్వేల్ కూడా బుచ్చిరెడ్డిపాళెం లాగే ముంబాయి రోడ్డు నడి ఊరులో నుండి పోతుంది. బుచ్చికి బైపాస్ చాలా కీలకం

## రాజానేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్‌చే దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ



**చిల్లకూరు, జనవరి 12, ప్రభాతవార్త** మండలంలోని చేడిమాల గ్రామంలోని శ్రీ భవాని సమేత నాగలింగేశ్వర స్వామి దేవస్థాన ప్రాంగణంలో సోమవారం రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధినేత రాజనేని శ్రీనివాసులు నాయుడు దాతృ త్వంతో చిల్లకూరు, కోట, చిట్టమూరు మండలాల్లోని దివ్యాంగులకు 1లక్ష 30వేల రూపాయలు విలువచేసే పది ట్రైసైకిళ్లు, రెండు వీల్ చైర్లు, ఒక స్టిక్‌ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా ట్రస్ట్ తరఫున దివ్యాంగులకు సేవ చేసుకునే భాగ్యం కలగడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఎవరికి ఏ ఆపద వచ్చినా మా ట్రస్టును సంప్రదించవచ్చునని, ముఖ్యంగా విద్య, వైద్యం అందించడంలో మా ట్రస్ట్ ఎప్పుడు ముందుంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు కో ఫౌండర్ రాజనేని శిరీషమ్మ, అధ్యక్షులు పిచ్చయ్య నాయుడు, వెంకటేశ్వర్లు నాయుడు, ట్రస్ట్ సభ్యులు బాబు, ప్రజెంద్రారెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కోడి పందేలు నిర్వహిస్తే చర్యలు : తహసీల్దార్



**గూడూరు, జనవరి 12, ప్రభాతవార్త** గూడూరు మండల పరిధిలోని గ్రామాల్లో సంక్రాంతి సందర్భంగా కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు చేపడతామని గూడూరు తహసీల్దార్ ఆర్.వి.ప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హై కోర్టు ఉత్తర్వుల మేరకు కోడి పందేలు నిషేదించడమైనదన్నారు. అలాగే కోడి పందేలు, జూదం నిర్వహిస్తే నిర్వహకులపై చట్టపరమైన చర్యలు చేపడతామన్నారు. వీటిని అరికట్టడానికి గ్రామస్థాయిలో పోలీస్ లతో కలిసి సచివాలయ సిబ్బంది కలిసి పని చేయాలన్నారు. ప్రజలందరూ ప్రశాంతంగా సంక్రాంతి పండుగను జరుపుకోవాలని పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు చేపడతామని హెచ్చరించారు.

## ఆర్టీఐ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పల్లి కోటేశ్వరరావు



**గూడూరు, జనవరి 12, ప్రభాతవార్త** ఆంధ్ర ప్రదేశ్ సమాచార హక్కు కార్యకర్త అసోసి యేషన్ ఉపాధ్యక్షులుగా పల్లి కోటేశ్వర రావుని నియమించినట్లు జాతీయ కార్యవర్గం ప్రక టించింది. సమాచార హక్కు చట్టాన్ని ప్రజల వరకు తీసుకెళ్లడం, అవినీతిపై పోరాటం చేయడం, సామాన్యులకు న్యాయం అందేలా కృషి చేయడం లక్ష్యంగా ఆయన సేవలం దిస్తారని సంఘం పేర్కొంది.పల్లి కోటేశ్వర రావు మాట్లా డుతూ ఈ బాధ్యతను తనకుఅప్పగించడంలో పూర్తి సహకారం అందించిన నాలి మధుసూదన్ యా దవ్‌కి, ఆర్టీఐ ఆక్టివిటీ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇన్‌చార్జి మద్దిశెట్టి సామె ల్,సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ శుక్లకి హృదయపూర్వకంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు.

## భూ సంబంధిత సమస్యలకు సత్వర పరిష్కారం



**నెల్లూరు అగ్రికల్చర్, జనవరి 12, ప్రభాతవార్త** రెవెన్యూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కృషి చేస్తున్నానని నెల్లూరు ఆర్డీవో ఎస్ఎస్ అనూష అన్నారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా ఆమె ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. తాను గూడూరు ఇన్‌చార్జి ఆర్డీవోగా విధులు నిర్వహిస్తూనే నెల్లూరు ఆర్డీవో కార్యా లయంలో తన దృష్టికి వచ్చిన భూ సమస్యలను సత్వరమే పరిష్కరించడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదేశాల మేరకు ముఖ్యంగా తన పరిధిలో మ్యుటేషన్‌లో రిజెక్ట్ అయిన సమస్యలు, పట్టా భూములకు సంబంధించి అడంగల్‌లో మార్పులు తదితర సమస్యలకు పరిష్కారం చూపు తున్నామన్నారు. తహసీల్దార్‌లు జాయింట్ ఎల్పిఎం అభ్యంతరాలపై ప్రజల సమస్యలకు పరిష్కారం చూపు తారని, వాటిని తాను కూడా పరిశీలించడం జరుగుతుందన్నారు. ఆదార్ రీసీడింగ్ తదితర సమస్యలను డివిజన్ పరిధిలోని తహసీల్దార్లు పరిశీలిస్తారని వివరించారు.

## నాగరాజు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



**సైదాపురం, జనవరి 12, ప్రభాతవార్త** మండల కేంద్రమైన సైదాపురం గ్రామంలోని దళిత వాడలో ఇటీవల అనారో గ్యంతో మృతి చెందిన కుంచం నాగరాజు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకొని ఆర్థిక సహాయం అందించాని మండల ఎమ్మార్పీఎస్ నాయకులు తహసీల్దార్ ఎం.సుభద్రని కలిసి సోమవారం వినతిపత్రం అందించారు. ఎంఈఎఫ్ మండల అధ్యక్షుడు మంగలపూడి చిరంజీవి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నక్కినబోయిన గంగాధర్, ఎంఎస్పీ మండల అధ్యక్షుడు కొండిపాకు వెంకటేశ్వర్లు, ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు ఆత్మకూరు పెంచలయ్య, ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి ఇనగలూరి ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## కోటి 37 లక్షలతో మిక్కిలింపేట అభివృద్ధికి శ్రీకారం

**గత ఐదేళ్లలో విధ్వంసం తప్ప అభివృద్ధి లేదు**

**ప్రజలకు సేవ చేయడం కోసం రాజకీయాలలోకి వచ్చాం ఎమ్మెల్యే**





**కొడవలూరు, జనవరి 12 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి పాలనలో రాష్ట్రం అబి.వృద్ధి సంక్షేమాలకు కేర్ ఆఫ్ అడ్రస్ గా మా రింది. పి4 స్ఫూర్తితో సంపన్నులు అభివృద్ధిలో భాగస్వాములు అయ్యేందుకు ముం దుగా రావడం హర్షనీయమని కోవూరు శాస నసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొ న్నారు. మండలం మిక్కిలంపేట గ్రామానికి అభివృద్ధి పనుల శంకుస్థాపన, ప్రారంభోత్స వ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి మం గళ వాయిద్యాల నడుమ, మహిళలు హార తలు,నాయకులు గజమాలలతో ఘన స్వా గతం పలికారు.90 లక్షలతో మిక్కిలింపేట నుంచి బుచ్చి రాజుపాళెం ప్రధాన రహ దారికి అనుసంధానం చేసే లింక్ రోడ్డు, 36 లక్షలతో విలేజ్ హెల్త్ సెంటర్ పనుల కు శంఖుస్థాపన, గ్రామంలో11 లక్షలతో ని ర్మించిన సిసి రోడ్ల ఎమ్మెల్యే ప్రారంభోత్స వం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఐదేళ్లలో విధ్వంసం తప్ప అభివృద్ధి జాడే లేదని కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన 20 నెలల్లో చేసిన అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రామాల గురించి వివరించారు. గత 20 నెలల్లో కొడవలూరు మండల వ్యాప్తంగా 10 కోట్ల 30 లక్షల అభివృద్ధి పనులు జరిగితే ఒక్క మిక్కిలింపేట పేట పంచాయతీలోనే 1 కోటి 37 లక్షలు కేటాయించామన్నారు.గత ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చి రైతాంగాన్ని భయ భ్రాంతులకు గురి చేస్తే చంద్రబాబు నాయుడు పాలనలో మీ భూమి మీ హక్కు అంటూ రైతుల భూములకు భద్రత కల్పిస్తూ పట్టాదార్ పాస్ పుస్తకాలు అందచేసిన విషయాన్ని ప్రజలకు గుర్తు చేశారు.మిక్కిలింపేట గ్రామంలో 36 లక్షలతో నిర్మించనున్న విలేజ్ హెల్త్ సెంటర్ కు స్థలదానం,గ్రామంలో 30 వేల తో వీధి లైట్లు వేయించిన దేవేళ్ళ విష్ణువర్ధన్ రెడ్డి దాతృత్వాన్ని అభినందించారు.ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రజాసేవ చేయాలన్న సంకల్పంతోనే దంప తులము రాజకీయాలలోకి వచ్చామన్నారు. చంద్రబాబు పాలనా దక్షతపై నమ్మకంతో రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు ముందుకొస్తున్నారని ఇఫ్కో కిసాన్ సెజ్ పెద్ద పారిశ్రామిక వాడగా మాం బోతుందని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. ఇఫ్కో కిసాన్ సెజ్ లో ఇప్పటికే 2 ఇథనాల్ ఫ్యాక్టరీలు పెట్టేందుకు సన్నాహాలు జరుగుతుండగా 6వేల 675 కోట్లతో 10 గిగావాట్ల సామర్థం గల పవర్ ప్లాంట్ ఏర్పాటుకు టాటా గ్రూప్ ముందుకు రావడం చాల సంతోషంగా ఉందన్నారు. రానున్న రెండేళ్లలో నియో జకవర్గ పరిధిలోని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు కె.స్ఫూర్తి రెడ్డి, ఎంపీడీఓ సుబ్బారావు, సర్పంచ్ కోడూరు బుజ్జిరెడ్డి, మండల టిడిపి అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్లు నాయుడు, టిడిపి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ భూలోక విజయకుమార్, ఎంపీటీసీ గరిక పాటి రాజేంద్ర, స్థానిక నాయకులు కోడూరు వేణుగోపాలరెడ్డి, సుధాకర్ రెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి, సుమంత్ రెడ్డి, శశిధర్ రెడ్డి, దగ్గు మాటి ప్రసన్న కుమార్ రెడ్డి, కోడూరు వెంకటసుబ్బారెడ్డి,కేతు వెంకటరమణా రెడ్డి,చక్కా మదన్, కోవూరు వెంకీ, నక్క రమణయ్య, పలుశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఇన్‌చార్జిల పెత్తనం ఎక్కువైంది

**- మా మాటలు పట్టించుకునే నాధుడే లేడు**





**కోవూరు, జనవరి 12 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లో తెలుగుదేశం పార్టీలో ఇన్‌చార్జిల పెత్తనం ఎక్కువైందని, దీంతో టీడీపీ సీనియర్ నాయకుల మాటలు పట్టించుకునే నాధుడే లేదని టీడీపీ సీనియర్ నాయకులు వేగూరు సుబ్బానాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. కోవూరు మం డలం వేగూరు గ్రామ పంచాయతీలో టీడీపీ నాయకులు కరేటి శ్రీనివాసులు , వేగూరు సుబ్బానాయుడుల ఆధ్వ ర్యంలో సోమవారం గ్రామ అభివృద్ధిపై నాయకులు, కార్య కర్తలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు గ్రామంలో 40 లక్షల మేర అబి.వృద్ధికి నిధులు రావడం జరిగిందన్నారు. ముఖ్యంగా గ్రా మీణ ఉపాధి హామీ పథకం, ఇరిగేషన్ పనులు పూర్తయినా నేటికీ బిల్లులు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి వాటిపై దృష్టి పెట్టి బిల్లులు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పిడుగుపాటుకు టీడీపీ కార్యకర్త చనిపోతే నేటికీ ఆ కుటుంబానికి ఆర్థికసాయం అందలేదన్నారు. సీతారామపురం, వసంతపురం గ్రామాలకు సంబంధించి వాటర్ ట్యాంక్ టెండర్లు కైవసం చేసుకున్నారని, ఇంతవరకు ఆ పనులు ప్రారంభం కాలేదన్నారు. టీడీపీ కార్యకర్తలకు ఏమైనా ఇబ్బందులు వస్తే ఏమీ చేయలేకపోతున్నామని ఈ సందర్భంగా వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను ఏకగ్రీవంగా తీర్మాణం రూపంలో ఆమోదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అమరావతి, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## సామాజిక ఆరోగ్యకేంద్రంలో యూనాని వైద్యశాలకు భూమి పూజ



**బుచ్చి జనవరి 12 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలోని సామా జిక ఆరోగ్యకేంద్రం ప్రాంగణంలో యూనాని వైద్యశాల భవన నిర్మా ణానికి సోమవారం భూమి పూజా కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ మోర్ల సు ప్రజా మురళీ,కూటమి నాయ కులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్‌ప ర్సన్ మోర్ల సుప్రజా మాట్లాడుతు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి,ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సహ కారంతో మున్సిపాల్టీలో 30 లక్షల రూపాయాలతో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ప్రాంగణంలో భవన నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. ప్రజలఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని యూనాని వైద్యశాలను ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని అన్నారు.బిజెపి నాయకులు జిల్లా కార్యదర్శి కాసా శ్రీనివాసులు మాట్లాడు తు భారత ప్రదాని నరేంద్రమోడీ ఈ నిధులను మంజూరు చేశారని తెలిపారు. వైస్ చైర్మన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి, జిల్లా పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఎంవి శేషయ్య, టౌన్ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు, బిజెపి అర్బన్ అధ్యక్షులు రామిశెట్టి కళ్యాణ్, జనసేననాయకులు ప్రసాద్, కౌన్సిలర్ మల్లారెడ్డి పాల్గొన్నారు.

## చట్ట ప్రకారం విచారణ జరిపి న్యాయం చేస్తాం: ఎస్పీ





**నెల్లూరు క్రైమ్, జనవరి 12, ప్రభాతవార్త:** జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమంలో 105 ఫిర్యాదులను పోలీస్ అధికారులు స్వీకరించారు. ప్రజా ఫిర్యాదుల పట్ల అలసత్వం ఉండరాదని, ప్రజలతో జవాబుదారీగా వ్యవహరించి పిటీషన్లను పరి ష్కరించాలని ఎస్పీ అజిత వేజెండ్ల అధికారులను ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, చట్టపరిధిలో పరిష్కారం చూపాలని ఆమె స్పష్టంచేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో యస్.పి స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దర్గామిట్టకి చెందినటువంటి వ్యక్తి కుమార్తె అనుమానాస్పదంగా మరణించినట్లు, 2024లో కేసు నమోదు అయినట్లు, లోతుగా దర్యాప్తు జరిపి తన కుమార్తె మరణానికి గల కారణాలు తెలియజేసి న్యాయం చేయాలని కోరారు. ఇందుకూరుపేటకి చెందిన వ్యక్తిని, చిత్తూరుకు చెందిన మహేష్ అనే వ్యక్తి సాఫ్ట్వేర్ జాబ్ ఇప్పిస్తానని నమ్మించి రూ. 2,85,000 తీసుకొని జాబు ఇప్పించకుండా నగదు తిరిగి ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని విచారించి న్యాయం చేయాలని కోరారు. పొదలకూరుకి చెందిన 85 ఏళ్ళ వృద్ధుని, తన భార్య కుమారులు సరిగా పట్టించు కోవడం లేదని హాస్పిటల్లో కూడా చూపించడం లేదని జీవనోపాధి కూడా ఇబ్బందిగా ఉందని విచారించి న్యాయం చేయాలని కోరారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా ఎస్పీ హామీ ఇచ్చారు.అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్.సౌజన్య, రూరల్ డిఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు, ఎస్బి డిఎస్పీ శ్రీనివాసరావు , లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి , బాలాజీ నగర్ సీఐ సాంబశివరావు, మహిళా స్టేషన్ సీఐ సుబ్బారావు, కంప్లైంట్ సెల్ సిబ్బందిపాల్గొన్నారు.

## మహిళలను మహారాణులుగా చేయడమే లక్ష్యం

**- టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షుడు జలీల్ అహ్మద్**



**కోట, జనవరి 12 ప్రభాతవార్త** మహిళలను మహారా ణులుగా చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని జిల్లా టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జలీల్ అహ్మద్ అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద వెలుగు ఆధ్వర్యంలో పెరటి కోళ్ల పంపిణీ సం దర్భంగా జలీల్ అహ్మద్ మాట్లాడారు. కోళ్ల పెంపకంతో మహిళల జీవన విధానం అభివృద్ధి చెందాలన్నారు. ఆ దిశగా లక్షాధికారులు కావాలన్నదే ప్రభుత్వ ఆశయ మన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా మహిళలకు స్త్రీ శక్తి పథకం ద్వారా బస్సుల్లో ఉచిత ప్రయాణం, పెన్షన్లు, రైతు భరోసా వంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రభుత్వం అంది స్తుందన్నారు. 18 నెలల కాలంలోనే ఇచ్చిన హామీలను 95 శాతం పూర్తి చేసినట్లు తెలిపారు. అనంతరం తహశీల్దార్ కె.జయజయరావు మాట్లాడుతూ మహిళలు కోళ్ల పెంపకంతో ఆర్థిక జీవన విధానం మెరుగు పరుచుకోవాలన్నారు. అనంతరం ఎంపిడిఓ దిలీప్‌కుమార్ మాట్లాడుతూ రైతులకు స్ప్రేర్ పంపులను కూడా రాయితీతో ప్రభుత్వం ఇస్తుందన్నారు. మండలంలో వంద యూనిట్లను పంపిణీ చేసినట్లు ఎపిఎం అనిల చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వేమారెడ్డి సౌజన్యరెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు పలగాటి భాస్క ర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి తిరుమలశెట్టి కోటేశ్వరరావు, నెల్లూరుపల్లి జలసంఘం అధ్యక్షుడు నెల్లూరు మోహ న్‌రెడ్డి, ఎఎంసి చైర్మన్ ప్రమీల, ఎంపిటిసి సురేష్, షంషుద్దిన్, వెంకన్నపాలెం సర్పంచ్ మధుయాదవ్, రఘురామయ్య, పల్లిముల్లు వెంకటకృష్ణరెడ్డి, టిడిపి జిల్లా కార్యదర్శి పోలమ్మ, సుహాసిని పాల్గొన్నారు.

## శ్రీమల్లికార్జునస్వామి,కామాక్షితాయి క్యాలెండర్ ఆవిష్కరణ



**బుచ్చి జనవరి 12 ప్రభాతవార్త** పవిత్ర పుణ్యక్షేత్రమైన జొన్నవాడ శ్రీమల్లికార్జు న స్వామి,కామాక్షితాయి క్యాలెండర్ ఆవి ష్కరణను కోవూరు శాసనసభ్యురాలు వేమి రెడ్డి ప్రశాంతిరెడ్డి ఆవిష్కరించా రు.జొన్న వాద దేవస్థానం రాష్ట్ర వ్యాప్తంగా ప్రసిద్ధి గాంచిన ఆధ్యాత్మిక క్షేత్రమని కొనియాడా రు.భక్తులకు సంవత్సరం పొడవునా జరిగే పూజలు,ఉత్సవాలు,విశేష ధార్మిక కార్యక్ర మాల వివరాలు పూ ర్తిగా ఉంటాయని ఆమెతెలి పారు. ఈక్యాలెండర్ ఆవిష్కరించడం ఆనందంగా ఉందని అన్నారు.దేవస్థానం చైర్మ న్ తిరుమూరు అశోక్‌రెడ్డి,పాలక మండలి సభ్యులు నక్కల శివకృష్ణ, దేవస్థాన సహాయ కమీషనర్ కార్యనిర్వ హణాధికారి ఆర్వభూమి వెంకటశ్రీనివాసు లరెడ్డి,అర్చకులు,వేదపండితులు,సిబ్బందినాయకులు, పాల్గొన్నారు,

## కిమ్స్ ఆసుపత్రి వైద్యులకు ‘ఐకాన్స్ ఆఫ్ హెల్త్ కేర్ 2026’ అవార్డు ప్రధానం





**నెల్లూరు, జనవరి 12, ప్రభాతవార్త –వైద్యం** 2026 జనవరి 11న విజ యవాడ టైమ్స్ ఆఫ్ ఇండియా – ఐ కాన్స్ ఆఫ్‌హెల్త్ కేర్ అవార్డ్స్ 2026 నాల్గవ ఎడిషన్ ఘనంగా ని ర్వహించారు. ఈ ప్రతిష్ఠాత్మక కార్య క్రమంనందు ఆరోగ్యరంగంలో విశి ష్టసేవలు అందించిన వారికి గౌరవం తెలియజేస్తూ వారి అసాధారణ కృషిని ప్రశంసించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుఆర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై సమాజానికి విశేష సేవలు అందించిన అవార్డు గ్రహీతలను స్వ యంగా సత్కరించారు. కార్డియాలజీ విభాగంలో డాక్టర్ సీఎస్ శ్రీనివాస్ రాజు, న్యూరో సర్జరీ విభాగంలో డాక్టర్ సి.కృష్ణ మోహన్, ఐకాన్స్ ఆఫ్ హెల్త్ కేర్ అవార్డు 2026 అందుకోవడం ఎంతో గర్వకారణం, అపార గౌరవంగా భావిస్తున్నాము. ఈ గుర్తింపు వైద్య నైపుణ్యం రోగుల సంరక్షణ, సేవల అభివృద్ధిపై ఉన్న నిరంతర నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ఈ అవార్డు సమాజ ప్రయోజనార్థం నైతిక విలువలతో కూ డిన కరుణతో కూడిన, ఆధునిక వైద్య సేవలను మరింత మెరుగ్గా అందించేందుకు ప్రేరణగా నిలుస్తుంది. ఇంతటి ప్రతిష్టాత్మకమైన అవార్డులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హెల్త్ మినిస్టర్ సత్యకు ఆర్ యాదవ్ చేతుల మీదుగా అందుకుని మా హాస్పిటల్ పేరు ప్రతిష్ఠలను అగ్రస్థాయికి తీసుకెళ్లినటువంటి మా సీనియర్ కార్డి యాలజి విభాగ అధిపతి డాక్టర్ సీఎస్ శ్రీనివాస్ రాజుకి, సీనియర్ కన్సల్టెంట్ న్యూరో సర్జన్ డాక్టర్ సి.కృష్ణ మోహన్‌కి మా యాజమాన్యం తరుపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.

## సఖి వన్ స్టాప్ సెంటర్‌కు ప్రత్యేక వాహనం ఏర్పాటు

**- జండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల**



**నెల్లూరు కలెక్టరేట్, జనవరి 12, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లాలో మహిళల భద్రత, సంక్షేమం, న్యాయ సహాయాన్ని మరింత బలోపేతం చేసే దిశగా మరో ముఖ్యమైన అడుగు పడింది. జిల్లా కల క్టర్ హిమాన్షు శుక్ల చేతుల మీదగా స ఖి వన్ స్టాప్ సెంటర్‌కు కేటాయించిన ప్రత్యే క వాహనాన్ని ఈరోజు ఘనంగా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జెండా ఊపి లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ మహిళలు, బాలికలు ఎదుర్కొనే హింస, వేధింపులు, వివక్ష వంటి సమస్యలకు తక్షణ సేవలు అందించడంలో సఖి వన్ స్టాప్ సెంటర్ కీలక పాత్ర పోషి స్తోందని పేర్కొన్నారు. కొత్తగా ప్రారంభించిన ఈ వాహనం ద్వారా బాధితులకు తక్షణ చేరువ, కౌన్సి లింగ్, వైద్య, పోలీస్, న్యాయ సహాయం వంటి సేవలను వేగవంతంగా అందించవచ్చని తెలిపారు. ఈ వాహనం జిల్లాలోని గ్రామీణ, దూర ప్రాంతాలకు కూడా సులభంగా చేరుకుని, బాధితులకు అవసరమైన సహాయాన్ని సమయానికి అందించడంలో ఉపయోగపడుతుందని అన్నారు. మహిళల భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అందులో భాగంగానే ఈ విధమైన సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, ఐసిడిఎస్ పీడీ హేన సూజన్, ఓఎస్‌సి నోడల్ ఆఫీసర్ వి.బి.అనురాధ సఖి సెంటర్ అడ్మిన్ షేక్. షహనాజ్ సఖి సిబ్బంది శాఖ ప్రతినిధులు, సఖి వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.